రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖకు అత్యుత్తమ ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహించిన 'ఆది కర్మయోగి అభియాన్' జాతీయ సదస్సులో, తెలంగాణ రాష్ట్రం గిరిజన సంక్షేమంలో అత్యుత్తమ పనితీరు కనబరిచింది. దీంతో భారత రాష్ట్రపతి చేతుల మీదుగా రాష్ట్ర ప్రతినిధులు జాతీయ అవార్డులు స్వీకరించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు విట్టా సర్వేశ్వర్ రెడ్డి, గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ సంచాలకులు డాక్టర్ వి.సముజ్వల, సహాయ సంచాలకులు పద్మ పి.వి.గురువారం హైదరాబాద్‌లోని సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి తమకు వచ్చిన పురస్కారాలను చూపి భారత గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ చేపడుతున్న పథకాలను వివరించారు.

SUMMONS
IN THE COURT OF PRL. JUNIOR CIVIL JUDGE AT: CHIRALA.
O.S. 216/2018

Atchutanna Pushpavalli, W/o Vasudevamurthy, Chirala ...**Plaintiff**

VS

Amara Pushpalatha, W/o Late Madhavarao W/o Kothamasu Seshasai and others ...**Defendants**

To
1. Kunisetty Sankara Rao, Chirala Present at Hyderabad ...**Defendant No. 7**
2. Kunisetty Sreenivasarao, Chirala Present at Hyderabad ...**Defendant No. 8**

Both are Sons of Late. Kunisetty Sambasiva Rao, Chirala.

Plaintiff has instituted a suit against you for injunction. You are hereby summoned to appear in this court in person or by a pleader on the 13th day of November 2025 at 10:30 AM. Take notice that in default of your appearance the suit will be determined in your absence.

By Order of the Court
K. SESHAGIRI RAO
Advocate,
Kotla Bazar,
CHIRALA-523155
Bapatla Disctict
Cell:94407 07914

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
మార్కాపురం

EA. No : /2025
EP. No : 3/2023
OS. No : 67/2018

Between
పూడి ప్రదీప్ కుమార్ ..... పిటిషనర్ /D.H.R
వర్సెస్
కొండ్ర నాసరయ్య (డైడ్) ... రెస్పాండెంట్స్/J.D.R

To
కొండ్రహరిత, W/o వెంకటస్వామి
D/o లేటు నాసరయ్య, హౌస్ వైఫ్,
R/o డోర్ నెంబర్ 9/46, హరిజన పాలెం
మార్కాపురం టౌన్,
ప్రస్తుత నివాసం : HNo : 38/18/B,
రోహిణి కాలనీ, సైనిక్‌పూరి హైస్కూల్ రోడ్డు,
అంబేద్కర్ నగర్, సైనిక్ పూరి, హైదరాబాద్,
TG స్టేట్ 500094,

పైనెంబర్ EP పిటిషన్‌ను DHR రైన దాఖలు పరచగాJDR.1చనిపోయినందున మీయొక్క నోటీసు కొరకు డి.హెచ్.ఆర్ఎన్నిమార్లు నోటీసులు మీకు పంపిననూ మీరు అందుకోని కారణంగా గౌరవ కోర్టు వారు మీ యొక్క నోటీసు మరియు హాజరు నిమిత్తం పత్రికా ప్రకటనకు గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఇవ్వడమైనది. కావున మీరు గాని మీ తరపున లాయర్ గాని తేదీ:27-10-2025న ఉదయం 10.30 నిమిషాలకు ప్రత్యక్షంగా గాని వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకునవలెను లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడుదని తెలియడమైనది

// గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
మార్కాపురం
తేదీ : 23-10-2025 ఇట్లు
తేళ్ల జోసెఫ్
మదిరే శ్రీరామరెడ్డి
అడ్వకేట్స్, మార్కాపురం

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE BENGALURU RURAL DISTRICT: BENGALURU
O.S. No. 700 OF 2010

Between: Sri. M. Manjunath, S/o. late. Muniswamappa, aged about 45 years, R/o. No.61, Chikkathoguru, Electronic City post, Bengaluru-560 100 ...**Plaintiff**

And: Sri P.J. Balani, S/o. late J.H. Balani, aged about 65 years, R/o. No.2990/H, 12th Main, HAL II Stage, Indirinagar, Bengaluru-560 038 & others ...**Defendants**

NOTICE TO DEFENDANT NO.4 UNDER ORDER V RULE 20 (i-a) READ WITH SECTION 151 OF CODE OF CIVIL PROCEDURE, 1908

To. Sri. Narasa Reddy, aged about 67 years, S/o. Veema Reddy, R/o. No.42, Raghav Rathna Towers, Opp. Medvena Hospital, Nampalli, Hyderabad Presently R/o. No.6, Domlur II Stage, Bengaluru-560 071 (GPA Holder of Defendants no. 1, 2 & 3).

Whereas the Plaintiff above named has filed the above suit against the Defendants for the relief of specific performance of contract and other relief/s in respect of the suit schedule property in pursuance of the agreement of sale dated 01/06/2007. In the above suit you being Defendant No.4. You are hereby summoned to appear before the court in person or by a pleader duly instructed on **21/11/2025** at **11.00 AM.** to answer the same, failing which the above suit will be disposed off ex-parte in your absence.

SCHEDULE - A

All the part and parcel of land measuring 5 acres 20 guntas in land bearing Sy.No.174/2, Old Sy.No.174, Situated at Kannamangala Village, Bidarahalli Hobli, Hosakote Taluk, now Bengaluru East Taluk and bounded on the: **East by:** Govt. land, **West by:** land belong to Hoodi Krishnappa & Muniswamappa, **North by:** land belongs to Angadi Choudappa @ Mootappa & thereafter govt. lands, **South by:** land belongs to Koludasapardha inamthi & Thippasandra Smt. Munigundamma

SCHEDULE - B

All the part and parcel of land measuring 2 acres 10 guntas in land bearing Sy.No.174/3, situated at Kannamangala Village, Biderahalli Hobli, Hosakote Taluk, now Bengaluru East Taluk and bounded on the **East by:** land belongs to M. Krishnappa, **West by:** land belong to Sunghal Ramaiah & Shivaramaiah, **North by:** land belongs to Kumbarsul Venkatappa, **South by:** land belongs to B.S. Venkataramaiah

Given under my hand and seal of the Court on this 13/10/2025

By order of the Court, Chief Ministerial Officer, Senior Civil Judge, Bengaluru Rural District, Bengaluru

Advocate for Plaintiff: **H.L. HANUMAN**
No.612, Chandra Building, 2nd floor,
Avenue Road, Bengaluru- 560 002

ఆర్థిక భద్రత లేదు.. గుర్తింపు తక్కువ..

- గ్లోబల్ లీడర్స్ 'ఆశా'లకు.. కనీస వేతనం కరువు
- ఈనెల 26, 27 తేదీల్లో ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభ
- యాప్‌తో మరింత పని ఒత్తిడి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆరోగ్య సంరక్షణలో ఆరోగ్య కార్యకర్తలది ముఖ్యమైన పాత్ర. కరోనా వంటి విపత్తు సమయంలో ప్రాణాలకు తెగించి వారు చేసిన సేవలు మరువలేనివి. అందుకే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆశాలను గ్లోబల్ లీడర్స్‌గా గుర్తించింది. అయినా వీరు ఎదుర్కొంటున్న సమస్యలు అనేకం. ఆర్థిక భద్రత లేదు.. గుర్తింపు లేకపోవడం, పని ప్రదేశంలో ఎదురవుతున్న తదితర సమస్యలు వారిని వెంటాడుతున్నాయి. వేతనాలు పెంచకపోవడంతో పాటు యాప్‌ల పేరుతో మరింత పని ఒత్తిడి పెంచుతున్నారు. పారితోషికం లేని పనులతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 28 వేల మంది ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యక్తలుగా తమ సేవలను అందిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 4,400లు కాగా మహబూబ్‌నగర్ జిల్లాలో 800 మంది ఆశాలు ఉన్నారు. టిబి, షుగర్, మలేరియా, క్షయ, ఎయిడ్స్, డెంగ్యూ వంటి రోగాలను ఎప్పటికప్పుడు గుర్తించి వీరికి సమీప ప్రాథమిక ఆస్పత్రిలో వైద్యం అందేలా చూస్తారు. బాలింతలు, గర్భిణులను సైతం ఆస్పత్రికి తీసుకెళ్తారు. ఎక్కడైనా ప్రభుత్వపరంగా సభలు జరిగినా పరీక్షా కేంద్రాలు, జాతరల సందర్భంగా ఏర్పాటు చేసే ప్రాథమిక చికిత్సలకు వెళ్లినా ఎటువంటి పారితోషికం ఉండదు. యాప్‌లో ప్రతి రోజూ వీరు పనితో పాటు రోగుల స్టేటస్, తదితర అంశాలను పెట్టాలి. ఇలా రోజులో విశ్రాంతి లేకుండా 24 గంటలూ పనిచేసినా ఉద్యోగ భద్రత లేదు. ఇచ్చే అరకొర వేతనాలతో కుటుంబాలు గడవక అప్పులపాలవుతున్నారు. మారుతున్న జీవన శైలి, వస్తున్న రోగాలతో ఆశాలపై పని భారం తీవ్రమయింది. రవాణా సౌకర్యం, అవసరమైన వైద్య పరికారాలు సైతం వీరికి అందుబాటులో లేవు. స్థిరమైన గౌరవ వేతనం ఇవ్వాలని వీరు ఏళ్ల తరబడి పోరాటాలు చేస్తున్నా.. పాలకులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆశాలు చెబుతున్నారు. 2020లో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కమ్యూనిటీ కార్యకర్తల హోదాను క్రమబద్ధీకరించాలని సిఫార్సు చేసింది. అయినా ప్రభుత్వ పరంగా ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. అనేక ఉద్యమాల కారణంగా కాస్త వేతనాలు పెంచి ఊరటనిచ్చినా అవి ఆశించిన స్థాయిలో లేవని ఆశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, మహబూబ్‌నగర్ జిల్లాలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర మహాసభలు ఈనెల 26,27 తేదీల్లో జరగనున్నాయి. ఈ మహాసభల్లో ఆశాల సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తారు. ఈ సభల సందర్భంగా 26వ తేదీ జరిగే బహిరంగ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది హాజరుకానున్నారు. అలాగే, మహాసభలకు ప్రతినిధులుగా 500 మంది హాజరుకానున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి నిర్మల, యూనియన్ సహాయ కార్యదర్శి, మహబూబ్‌నగర్ జిల్లా

'మేము ఆశాలుగా చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తున్నాం. కాని ఇతర ఉద్యోగుల మాదిరి మా జీతం ఎంత అంటే చెప్పుకోలేకపోతున్నాం. పిల్లల చదువులు, బట్టలు, పాలు ఇలా ప్రతి దానికి బయట అప్పులు తెచ్చి కుటుంబాన్ని పోషిస్తున్నాం. ప్రభుత్వం మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి'

గౌరవ వేతనం కాదు.. కనీస వేతనం ఇవ్వాలి హైమావతి, యూనియన్ ఉపాధ్యక్షులు, మహబూబ్‌నగర్ జిల్లా

'అందరిలాగే మేము ప్రజలకు సేవలు అందిస్తున్నాం. ప్రభుత్వం ఏ కార్యక్రమం తీసుకున్నా సంపూర్ణంగా సహకరిస్తున్నాం. కనీస వేతనం అమలు చేయాలి'

గౌరవ ప్రదమైన వేతనం ఇవ్వాలి
సావిత్రి, ఆశాయూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు, మహబూబ్‌నగర్

'ఆశాల చేత 24 గంటలు పనిచేయించుకుంటూ వేతనంలో వివక్ష చూపుతున్నారు. పారితోషికంతో సంబంధం లేని పనులు చేయమని ఒత్తిడి చేస్తున్నారు. మాకు సమాజంలో గౌరవప్రదమైన వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలి'

ఆశాలకు కనీస వేతన చట్టం అమలు చేయాలి దీప్లానాయక్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, మహబూబ్‌నగర్ జిల్లా

'గ్రామీణ ప్రాంతాల్లో ఆశాలు శాఖా పరంగా అనేక సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా ఆశాలు 24 గంటలు పనిచేసినా వారికి కనీస వేతన చట్టం అమలు చేయడం లేదు. రూ.9 వేలు ఇస్తే.. వారి కుటుంబాలు ఎలా గడుస్తాయి? ఇప్పటికైనా వారికి కనీస వేతన చట్టం అమలు చేయాలి. విధినిర్వహణలో యూనిఫాం, షూస్‌తో పాటు రవాణా సదుపాయాలు కల్పించి పనిభారం తగ్గించాలి'

టెన్త్ పరీక్షల ఫీజు చెల్లింపు తుది గడువు నవంబర్ 13

హైదరాబాద్ బ్యూరో : పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈనెల 30 నుంచి తమ పరీక్ష ఫీజును చెల్లించవచ్చు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు పివి శ్రీహరి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫీజు చెల్లింపునకు తుది గడువు వచ్చేనెల 13 వరకు ఉందని తెలిపారు. ఆలస్య రుసుం రూ. 50 తో అదేనెల 15 నుంచి 29 వరకు, రూ.200తో డిసెంబర్ రెండు నుంచి 11 వరకు, రూ.500తో అదేనెల 15 నుంచి 29 వరకు చెల్లించడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు కలిపి పరీక్షల ఫీజు రూ.125 చెల్లించాలని కోరారు. ఫెయిలైన విద్యార్థులు మూడు సబ్జెక్టుల వరకు రూ. 110, అంత కంటే ఎక్కువ సబ్జెక్టులు ఉంటే రూ.125 చెల్లించాలని సూచించారు. ఒకేషనల్ విద్యార్థులు రూ.125కు అదనంగా రూ.60 కట్టాలని పదో తరగతి విద్యార్థులు సకాలంలో పరీక్షల ఫీజు చెల్లించాలని కోరారు.

ఫారం - జి

ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానం
మెసర్స్ వి.ఆర్. కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్
ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం వద్ద స్టీమ్‌కోల్ వ్యాపారంలో ఉన్నది
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు ఇన్‌సాల్వెన్సీ తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2016 లోని రెగ్యులేషన్ 36A లోని సబ్-రెగ్యులేషన్ (1) క్రింద)

సంబంధిత వివరములు		
1.	పాన్ & సిఐఎన్ / ఎల్ఎల్‌పి నెం. తో కార్పొరేట్ డెటార్ పేరు	మెసర్స్ వి.ఆర్.కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ PAN: AAHCV1924G CIN: U52100AP2019PTC113509
2.	నమోదిత కార్యాలయ చిరునామా	సర్వే నెం. 133/7, శ్రీ షిర్డీ సాయి వెటర్నరీ కాలనీ, హనుమంతవాక, గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెం. 166, విశాలాక్షినగర్, గవర్నమెంట్ డైరీ ఫామ్, విశాఖపట్నం, విశాఖపట్నం (అర్బన్), ఆంధ్రప్రదేశ్, ఇండియా-530040. కార్పొరేట్ ఋణగ్రహీత యొక్క ఖాతాల పుస్తకాలు ఇక్కడ నిర్వహించబడతాయి : 6-3-652/K/16/4, నాల్గవ అంతస్తు, కౌటిల్య కాంప్లెక్స్, సోమాజిగూడ, హైదరాబాద్, నాంపల్లి, తెలంగాణ, ఇండియా-500082
3.	URL వెబ్‌సైట్	లేదు
4.	స్థిరాస్తులు మెజారిటీ ఉన్న స్థలం యొక్క వివరాలు	కార్పొరేట్ ఋణగ్రహీత గతంలో వ్యాపార కార్యకలాపాల్లో ఉన్నారు. ఆస్తులు పైన పేర్కొన్న వరుస నెం.2 చిరునామాలో ఉన్నాయి
5.	ప్రధాన ఉత్పత్తులు / సేవల యొక్క వ్యవస్థాపించిన సామర్థ్యం	ఇది ఒక ట్రేడింగ్ కంపెనీ కావున వర్తించదు.
6.	గత ఆర్థిక సంవత్సరంలో విక్రయించబడిన ప్రధాన ఉత్పత్తులు / సేవల పరిమాణం మరియు విలువ	2023-2024 ఆర్థిక సంవత్సరానికి T/O 95.74 లక్షలు, 2022-2023 ఆర్థిక సంవత్సరానికి T/O 15,562.44 లక్షలు. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి అందుబాటులో ఉన్న ఆడిట్ చేయబడిన FS ప్రకారం
7.	ఉద్యోగుల / వర్క్‌మాన్ యొక్క సంఖ్య	PF రికార్డుల ప్రకారం ఒకే ఒక్క ఉద్యోగి
8.	రెండు సంవత్సరాల చివరిగా అందుబాటులో ఉన్న ఆర్థిక నివేదికలు (షెడ్యూళ్ళతో) సహా మరిన్ని వివరాలు, ఋణదాతల జాబితాలు URL లో అందుబాటులో ఉన్నాయి	ఆసక్తిగల PRA లు రిజల్యూషన్ ప్రొఫెషనల్ ఇ-మెయిల్ cirp.vrcommodities2025@gmail.com కు అభ్యర్థన పంపడం ద్వారా పొందవచ్చును.
9.	కోడ్ యొక్క సెక్షన్ 25(2) (హెచ్) క్రింద రిజల్యూషన్ దరఖాస్తుదారుల తీర్మానం కొరకు అర్హత లభించు యుఆర్ఎల్	ఆసక్తిగల PRA లు రిజల్యూషన్ ప్రొఫెషనల్ ఇ-మెయిల్ cirp.vrcommodities2025@gmail.com కు అభ్యర్థన పంపడం ద్వారా పొందవచ్చును.
10.	ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణకు ఆఖరి తేదీ.	08-11-2025
11.	ఔత్సాహిక తీర్మాన దరఖాస్తుదారుల తాత్కాలిక జాబితా జారీ తేదీ.	18-11-2025
12.	తాత్కాలిక జాబితాకు అభ్యంతరములు దాఖలు చేయుటకు ఆఖరి తేదీ.	23-11-2025
13.	ఔత్సాహిక తీర్మాన దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేదీ.	03-12-2025
14.	ఔత్సాహిక తీర్మాన దరఖాస్తుదారులకు తీర్మాన ప్లాన్ల కొరకు అభ్యర్థన మరియు ఇన్ఫర్మేషన్ మెమొరాండం ఎవాల్యుయేషన్ మ్యాట్రిక్స్ జారీ తేదీ.	08-12-2025
15.	తీర్మాన ప్లాన్ల యొక్క దాఖలుకు ఆఖరి తేదీ.	07-01-2026
16.	ఆసక్తి వ్యక్తీకరణను సమర్పించడానికి ఇమెయిల్ ఐడిని ప్రాసెస్ చేయండి	cirp.vrcommodities2025@gmail.com

సం/- CA ఇమ్మానేని చైతన్య కిరణ్
రిజల్యూషన్ ప్రొఫెషనల్
IBBI Reg No: IBBI/IPA-002/IP-N01257/2023-2024/14280
40-26-22, మొహిద్దిన్ స్ట్రీట్, చంద్రమౌళిపురం,
BSNL టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఎదురుగా, లబ్బీపేట, ఎమ్.జి.రోడ్,
విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010
తేది. : 24-10-2025
ప్రదేశం : విజయవాడ
మెసర్స్ వి.ఆర్.కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున (In CIRP)

జూబ్లీహిల్స్‌లో భారీ మెజార్టీకి ప్రయత్నించాలి

- బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మాగంటి సునీత గోపీనాథ్‌కు భారీ మెజారిటీ వచ్చేలా ప్రయత్నం చేయాలని బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కె.చంద్రశేఖర్‌రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలవద్దకు వెళ్లి వారితో మమేకమై కాంగ్రెస్ దుష్ట పాలన పట్ల మరింత అవగాహన కల్పించాలని సూచించారు. నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దోపిడీ పాలనతో ఇప్పటికే రాష్ట్రం గుల్లయ్యిందని వివరించారు. ఇక జూబ్లీహిల్స్‌లో తన అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ఓ రౌడీషీటర్‌ను నిలబెట్టి హైదరాబాద్ ప్రజల విజ్ఞతకు కఠిన పరీక్ష పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. విజ్ఞులైన జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన రౌడీషీటర్ ఫ్యామిలీ నుంచి వచ్చిన అభ్యర్థిని చిత్తుగా ఓడించి, జూబ్లీహిల్స్ గౌరవాన్ని హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడుకుంటారనే విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల నేపథ్యంలో, బిఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపు లక్ష్యంగా, పార్టీ అధినేత కెసిఆర్ అధ్యక్షతన, ఎర్రవెల్లి నివాస ప్రాంగణంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పోటీలో ఉన్న అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ సహా, ఉప ఎన్నిక కోఆర్డినేటర్లుగా ఉన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సహా పార్టీ సీనియర్ నేతలు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎమ్మెల్సీ మహమూద్‌అలీ, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, జి జగదీశ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, చామకూర మల్లారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. వీరితో పాటు జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల, క్లస్టర్ల ఇంచార్జులు పాల్గొన్నారు. వారిలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ చైర్మెన్లు, పార్టీ సీనియర్ నేతలు, ముఖ్య నేతలు, స్థానిక కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, తదితర పార్టీ కీలక నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశం సందర్భంగా పార్టీ అభ్యర్థి గెలుపు దిశగా ఇప్పటికే ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఇప్పటిదాకా కొనసాగుతున్న ప్రచారం సంబంధిత అంశాల మీద అధినేతకు ఇన్‌చార్జులు రిపోర్ట్ చేశారు. పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలు ఎత్తుగడలు, కార్యాచరణకు సంబంధించి, అధినేత కేసీఆర్ సమావేశంలో సమీక్షించి దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో రాష్ట్రంలో దిగజారిన అభివద్ధి గురించి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో తలెత్తిన ప్రమాదకర పరిస్థితులను గురించి వారికి ఇంటింటికీ తిరిగి వివరించాలని పార్టీ నేతలకు వివరించారు. బిఆర్ఎస్ పదేండ్ల పాలనాకాలంలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, మానవీయ కోణంలో అమలుచేసిన సంక్షేమ పథకాలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎందుకు మాయమయ్యాయనే విషయాన్ని ప్రజలతో కలిసి చర్చించాలని అధినేత కెసిఆర్ సూచించారు.

కాంగ్రెస్ హయాంలోనే యువతకు ఉద్యోగాలు

- నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేయండి
- రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా 14 మంది సబ్ రిజిస్ట్రార్లు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నీళ్లు, నిధులు, నియామకాల ప్రాతిపదికన ఏర్పడిన తెలంగాణలో సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్-2 నియామకాల్లో ఎంపికై స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో సబ్ రిజిస్ట్రార్లుగా నియమితులైన 14మంది అధికారులు గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వారిని మంత్రి అభినందించారు. నూతన సబ్ రిజిస్ట్రార్లకు ఇండియన్ స్టాంప్ యాక్ట్ బుక్‌లను తన చేతుల మీదుగా ఇచ్చారు. అనంతరం పొంగులేటి మాట్లాడుతూ... గత దశాబ్ద కాలంలో నిరుద్యోగ యువత కన్నకలలు కల్లలై పోయాయని, ఉద్యోగాల నియామక ప్రక్రియలో గత ప్రభుత్వం చూపించిన అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగ యువత ఆశలు అడుగంటిపోయాయని విమర్శించారు. ఆనాటి ప్రభుత్వం చేపట్టిన అరకొర ఉద్యోగ నియామక ప్రక్రియల్లో చోటు చేసుకున్న అక్రమాలు, పేపర్ లీకేజీలు, అసమర్థ పరీక్షా నిర్వహణ వల్ల అర్హులైన యువతకు ఉద్యోగాలు రాని పరిస్థితి దాపురించిందన్నారు. ఈ పరిస్థితుల్లో ఇందిరమ్మ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. 20 నెలల పాలనా కాలంలో ఇప్పటి వరకు సుమారు 70 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని వివరించారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలన్న ఆలోచన మేరకు వివిధ శాఖల తరపున కార్యాచరణను విస్తృతం చేశామన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రెవెన్యూ శాఖలో జిపిఒల నియామకం, హౌసింగ్ విభాగంలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో దాదాపు 350 మంది ఇంజినీర్లు, సర్వే విభాగంలో 3465 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఉపాధి అవకాశాలు కల్పించామని వివరించారు. కొత్తగా ఉద్యోగాల్లో చేరే అధికారులు సామాన్య ప్రజలే లక్ష్యంగా సేవలు అందించాలనీ, తద్వారా ఉద్యోగానికి న్యాయం చేసి ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ చాలా జాగ్రత్తగా పనిచేయాల్సి ఉంటుందని, నిజాయితీ, నిబద్ధత అంకితభావం, క్రమశిక్షణతో పనిచేసి ప్రభుత్వ పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేయాలని కోరారు.

కాళ్లు మొక్కి వేడుకున్న 'ఇళ్ల' లబ్ధిదారులు

కాళ్లు మొక్కి వేడుకుంటున్న లబ్ధిదారులు

- పట్టాలు ఇప్పించాలని తహసీల్దార్, ఎస్ఐలకు వినతి
- ఇళ్లకు తాళాలు వేసేందుకు రెవెన్యూ సిబ్బంది యత్నం
- ప్రతిఘటించిన ఇళ్ల లబ్ధిదారులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నాలుగేళ్ల కిందట పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు పట్టాలిచ్చేందుకు ప్రభుత్వం ఎందుకు నిరాకరిస్తుందని నిరుపేద లబ్దిదారులు ప్రశ్నిస్తున్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను తహశీల్దార్ జి.శ్రీనివాస్, ఎస్ఐ ఉపేందర్ సందర్శించారు. ఇళ్లు ఖాళీ చేయాలని లబ్ధిదారులకు సూచించారు. దాంతో లబ్దిదారులు అధికారుల కాళ్లు పట్టుకొని వేడుకున్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ.. దసరా రోజు సుమారు 280 మంది లబ్దిదారులు గృహప్రవేశం చేసి, పది రోజులుగా అక్కడే వంటావార్పు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఇళ్లకు పట్టాలిప్పించాలని పోరాటం చేస్తున్నా జిల్లా కలెక్టర్ గాని, స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి గాని పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నేడు శిథిలావస్థకు చేరుతుంటే గూడు లేని తాము తలదాచుకోవడానికి అందులో ఉండడం నేరమా అని ప్రశ్నించారు. ఈ క్రమంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద విద్యుత్ సరఫరాను అధికారులు నిలిపివేశారని, తాగునీరు, విద్యుత్ సౌకర్యం లేక పది రోజులుగా మహిళలు చిన్నపిల్లలతో నరకయాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరించి, ఇండ్లకు పట్టాలిచ్చేలా స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ చొరవచూపాలని కోరారు.

IN THE COURT OF THE XII ADDL DIST JUDGE SRIKALAHASTI
L.A.NO. 711/2025
O.S.No. 97/2023

Between
M.Venkata Subbaraju ... Plaintiff
And
V. Babu Reddy ...Defendants

Notice to R7

To R7 : M/s Aspireality Devolopers rep by its partner premkumar bonam s/o Raveendra Babu aged about 47 years R/o 5-1-29/A GVR complex,Kaviraj Nagar khammam urban khammam district Telangana state

పై దావాలో మిమ్మల్ని R7 ప్రతివాదులుగా చేర్చినట్లుగా తెలియపరచడమైనది. ఇందులో మీకు ఎలాంటి అభ్యంతరములు వున్న యెడల తేది 27.10.2025న ఉదయం 10:30 గంటలకు మీరు ప్రత్యక్షముగా గాని, న్యాయవాదిగాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో పై విషయమై మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదాతేదీ: 27.10.2025
G.SEKHAR, M.A., B.L.,
Advocate, Srikalahasti

LAURUS Labs
Chemistry for Better Living

లారస్ ల్యాబ్స్ లిమిటెడ్
(CIN : L24239AP2005PLC047518)
రిజిస్టర్డు ఆఫీసు:లారస్ ఎన్‌క్లేవ్, ప్లాట్ ఆఫీసు 01, ఇ, బోనంగి గ్రామం, పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్, 531021 ఇండియా.
కార్పొరేట్ ఆఫీసు: 2వ అంతస్తు, ఎస్‌డిఇ సెరీన్ చాంబర్స్, రోడ్ నెం.7, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ, ఇండియా.
టెలిఫోన్: +91 40 3980 4333 ; **ఫ్యాక్స్** : +91 040 3980 4320 ; **ఇ-మెయిల్:** secretarial@lauruslabs.com; **వెబ్‌సైట్:** www.lauruslabs.com

30 సెప్టెంబరు, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ సంవత్సర కాలవ్యవధి కొరకు ఆడిట్‌చేయని ఏకీకృత ఆర్థిక ఫలితాల సారాంశం ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌ను అనుసరించి సిద్ధం చేయబడినవి
(రూ.కోట్లలో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్థ సంవత్సరం		ముగిసిన సంవత్సరం
		30-Sep-25	30-Jun-25	30-Sep-24	30-Sep-25	30-Sep-24	31-Mar-25
		(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేసినవి)
1	కార్యకలాపాల నుండి పూర్తి ఆదాయం	1,653.47	1,569.57	1,223.70	3,223.04	2,418.61	5,553.96
2	కాలవ్యవధి కొరకు నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ అంశములకు ముందు)	269.73	224.22	22.81	493.95	41.27	484.29
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ అంశముల తరువాత)	269.73	224.22	22.81	493.95	41.27	484.29
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ అంశముల తరువాత)	194.49	161.68	19.95	356.17	32.63	358.34
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	188.82	160.97	19.53	349.79	32.52	354.69
6	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ అంశముల తరువాత) ఆపాదించబడిన						
	1) కంపెనీ యొక్క ఈక్విటీ వాటాదారులు	194.97	163.02	19.84	357.99	32.35	358.32
	2) నాన్-కంట్రోలింగ్ ఇంట్రెస్ట్లు	(0.48)	(1.34)	0.11	(1.82)	0.28	0.02
7	కాలవ్యవధి అట్రిబ్యూటెడ్ కొరకు పూర్తి సమగ్ర ఆదాయం						
	1) కంపెనీయొక్క ఈక్విటీ వాటాదారులు	189.30	162.31	19.42	351.61	32.24	354.67
	2) నాన్-కంట్రోలింగ్ ఇంట్రెస్ట్లు	(0.48)	(1.34)	0.11	(1.82)	0.28	0.02
8	ఈక్విటీ వాటా మూలధనం	107.96	107.96	107.83	107.96	107.83	107.85
9	ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా నిల్వలు (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి) మరియు నాన్-కంట్రోలింగ్ ఇంట్రెస్ట్లు						4,364.71
10	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున)						
	1. బేసిక్ : రూ.*	3.61	3.02	0.37	6.63	0.60	6.65
	2. డైల్యూటెడ్: రూ.*	3.61	3.02	0.37	6.63	0.60	6.64

* ముగిసిన త్రైమాసికం మరియు అర్థ సంవత్సర కాలవ్యవధి కొరకు వార్షికం కానివి.

గమనికలు:

1) 30 సెప్టెంబరు, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ సంవత్సర కాలానికి ఆడిట్‌చేయని స్టాండాలోన్ ఆర్థిక ఫలితాలపై అదనపు సమాచారం.
(రూ.కోట్లలో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్థ సంవత్సరం		ముగిసిన సంవత్సరం
		30-Sep-25	30-Jun-25	30-Sep-24	30-Sep-25	30-Sep-24	31-Mar-25
		(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేసినవి)
1	కార్యకలాపాల నుండి పూర్తి ఆదాయం	1,566.60	1,432.75	1,184.85	2,999.35	2,301.78	5,216.98
2	పన్నుకు ముందు లాభం	288.84	211.44	58.09	500.28	96.89	503.81
3	పన్ను తరువాత లాభం	215.67	157.94	42.44	373.61	71.22	380.39
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	215.48	157.75	42.73	373.23	71.79	379.63

2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజితో దాఖలు చేయబడిన త్రైమాసికం/ అర్థ సంవత్సర కాలానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విదంగా ఉన్నవి. త్రైమాసికం/ అర్థ సంవత్సర కాలానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్ మరియు కంపెనీ వెబ్‌సైట్: www.bseindia.com, www.nseindia.com and www.lauruslabs.com నందు అందుబాటులో ఉన్నాయి. ఈ సమాచారాన్ని క్రింద ఇచ్చిన QR CODE స్కాన్ చేయడం ద్వారా కూడా పొందవచ్చును.

3) ఆడిట్ కమిటీచే సమీక్షించినట్లుగా కంపెనీ యొక్క పై పేర్కొన్న ఆర్థిక ఫలితాలు 23 అక్టోబరు, 2025న నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 23 అక్టోబరు, 2025

బోర్డు ఆదేశాల మేరకు
లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ తరపున
డా. సత్యనారాయణ చావ
పూర్తికాలిక డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

నగరంలో హోమ్‌లేన్ 7వ స్టూడియో ఏర్పాటు

హైదరాబాద్ : నగరంలోని ఇంటి యజమానులకు కోరుకున్న విధంగా ఇంటీరియర్‌లను అందించడానికి కోకాపేటలో ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించినట్లు హోమ్‌లేన్ వెల్లడించింది. దీంతో హైదరాబాద్‌లో తమ సెంటర్లు 7కు చేరాయని ఈ హోమ్ ఇంటీరియర్స్ ప్లాట్‌ఫామ్ పేర్కొంది. 2026 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి నగరంలో 10 స్టూడియోలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని హోమ్‌లేన్ సిఒఒ తనూజ్ చౌదరీ తెలిపారు. తమ సంస్థకు వరంగల్, కరీంనగర్, నిజామాబాద్‌లలోనూ సెంటర్లున్నాయన్నారు. దేశవ్యాప్తంగా 64 లైవ్ స్టూడియోలున్నాయని పేర్కొన్నారు.

లారస్ ల్యాబ్స్ లాభాల్లో 875 శాతం వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో లారస్ ల్యాబ్స్ నికర లాభాలు 875 శాతం వృద్ధితో రూ.195 కోట్లు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.19.84 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.1,224 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. 2025-26 క్యూ2లో 35 శాతం పెరుగుదలతో రూ.1,653 కోట్లుగా చోటు చేసుకుంది. ముఖ్యంగా సిడిఎంఒ వ్యాపారం పెరిగి ఆర్థిక ఫలితాలకు మద్దతును అందించిందని ఆ కంపెనీ పేర్కొంది.

42 శాతం రిజర్వేషన్లకు బిజెపియే అడ్డు

- ట్రంప్‌కు బానిసగా మారిన మోడీ
- కేంద్ర నిరంకుశ పాలనకు పోరాటాలకు సిద్ధం కావాలి : ఎస్ వీరయ్య

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ వీరయ్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసినా దాన్ని చట్టం చేయకుండా కేంద్ర ప్రభుత్వం తొక్కిపడుతున్నదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అనేది వివాదంగా మారిందన్నారు. నామినేషన్లు వేసి చివరికి కోర్టు తీర్పుతో ఎన్నికలు ఆగిపోవడం కేంద్ర ప్రభుత్వ కుట్రలో భాగమేనని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు ఆదేశానుసారం కులగణన చేపట్టి కమిషన్‌కు పంపిస్తే కమిషన్ విశ్లేషణ చేసి 42 శాతం రిజర్వేషన్ అమలు చేయవచ్చని సిఫారసు చేసిందన్నారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టినప్పుడు బిజెపి ఎమ్మెల్యేలు అంగీకరించారని తెలిపారు. కానీ అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపితే వారు ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది బిజెపి ఎంపిలు ఉన్నా.. వారు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి అఖిలపక్షంతో సమావేశమై అన్ని పార్టీల ప్రతినిధులను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచించారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్‌కు మోడీ ప్రభుత్వం బానిసగా మారిందని విమర్శించారు. దేశ ప్రజలకు హాని తలపెట్టే బిజెపి నిరంకుశ పాలనకు చరమగీతం పాడకతప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలోని వృద్ధ దంపతులపై రాష్ట్ర సర్కార్ చిన్నచూపు చూస్తుందని అన్నారు. ఉద్యోగులు, కార్మికులు వారి తల్లిదండ్రులను విస్మరిస్తే ఉద్యోగుల వేతనాల్లో కోతలు విధిస్తామని తెలపడం సమంజసం కాదన్నారు. సోషలిస్టు దేశాల్లో వృద్ధులకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి వారి అలనాపాలన చూసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి, దావూద్, రత్నం రాజేందర్, కొప్పుల రఘుపతి, నాయకులు రత్నం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖలో అవినీతి విచారణ

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎక్సైజ్ శాఖలో అవినీతి, అక్రమాలపై విచారణ జరపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మద్యం టెండర్ల విషయంలో రాష్ట్ర వ్యాప్తంగానూ ఆందోళనలు వ్యక్తమవుతున్నదని తెలిపారు. మద్యం షాపులు, టెండర్ల విషయాల్లో వేలం పాడటానికి మొత్తం సిండికేట్ అయ్యారనీ, పాత వాళ్లకే టెండర్లు ఇవ్వాలని అధికారులు, కొత్త వాళ్లకే ఇవ్వాలని ఆ శాఖ మంత్రి పట్టుబట్టినట్టు తెలుస్తున్నదని పేర్కొన్నారు. అధికారులకు, మంత్రికి మధ్య విభేదాలకు కారణమేంటి? ఐఏఎస్ అధికారి రిజ్వీ వీఆర్ఎస్ ఎందుకు తీసుకున్నారు? అని ప్రశ్నించారు. ఆ శాఖలో జరుగుతున్న పరిణామాలపై ప్రభుత్వంగానీ, సీఎం రేవంత్‌రెడ్డి గానీ స్పందించకపోవడం సరిగాదని పేర్కొన్నారు. తక్షణమే ఆ శాఖలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి, వాటిని అరికట్టేందుకు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. మంత్రులతో పాటు, పలుకుబడి కలిగిన నాయకుల ఒత్తిళ్ల వల్లనే పదేళ్ల సర్వీస్ ఉండగానే ఆబ్కారీ ముఖ్యకార్యదర్శి రిజ్వీ వీఆర్ఎస్ తీసుకున్నట్టు కనిపిస్తున్నదనీ, ఆయన వీఆర్ఎస్‌కు గల కారణాలను బహిర్గతం చేయాలని కోరారు.

హైదరాబాద్‌కు చేరుకున్న స్పీకర్, చైర్మన్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

నార్త్ అమెరికా ఖండంలోని బార్బడోస్ దేశంలో జరిగిన 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఎ) కాన్ఫరెన్స్‌లో అసెంబ్లీ బృందం పాల్గొంది. అనంతరం స్టడీ టూర్‌లో భాగంగా ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఇటలీ దేశాలలో పర్యటించింది. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ ముదిరాజ్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి నరసింహాచార్యులతోపాటు అధికారులు గురువారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ద్వారా తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు.

బిసి బిల్లును ఆమోదిస్తారా... రాజీనామా చేస్తారా..?

- బిసిల రాజ్యాధికారానికి రాజ్ భవన్ అడ్డు
- బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర చైర్మెన్ డా. రాచాల యుగంధర్ గౌడ్

రాజ్ భవన్ ముట్టడించి రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న బిసి పొలిటికల్ జెఎసి నాయకులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిసి బిల్లును వెంటనే ఆమోదించాలని, లేదంటే గవర్నర్ తన పదవికి రాజీనామా చేయాలని బిసి పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలనే డిమాండ్‌తో గురువారం బిసి పొలిటికల్ జెఏసి ఆధ్వర్యంలో 'చలో రాజ్ భవన్' నిర్వహించారు. ఈ క్రమంలో రాజ్ భవన్ ముట్టడికి బయల్దేరిన బిసి నేతలను పోలీసులు అడ్డుకోవడంతో వారు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 42 శాతం బిసి రిజర్వేషన్ల ఆర్డినెన్స్‌ను గవర్నర్ తన వద్దనే ఉంచుకొని సంతకం చేయకుండా ఆలస్యం చేస్తున్నారన్నారు. గవర్నర్ కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్‌లా వ్యవహరిస్తూ బిసిల హక్కులను అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. బిజెపి ఎంపిలు కూడా కేంద్రంపై ఒత్తిడి తేవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని గవర్నర్ నిలువరించడం బిసిలను రాజకీయంగా వెనక్కి నెట్టే కుట్రలో భాగమేమని అన్నారు. గవర్నర్ వెంటనే ఆర్డినెన్స్‌పై సంతకం చేయాలని, కేంద్ర ప్రభుత్వం 42 శాతం బిసి రిజర్వేషన్ల చట్టాన్ని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, బిసిల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తదనంతరం నాయకులు గవర్నర్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి మేధావుల ఫోరం చైర్మన్ చిరంజీవులు, ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు జి.కిరణ్ కుమార్, బిసి పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలరాజు గౌడ్, ఒయు ఇన్‌చార్జి గణేష్ గౌడ్, నాయకులు అయిలి వెంకన్న, దుర్గయ్య గౌడ్, సింగం నాగేష్, బైరు శేఖర్, వివి గౌడ్, గోటూరి రవీందర్, గూడూషా, అంజన్న యాదవ్, దేవర శివ, ధర్మేంద్ర సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌లో అత్యాధునిక వైద్య పరికరాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లోని సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగంలో రెండు అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ పరికరాలను గురువారం నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప ప్రారంభించారు. పరికరాల మొత్తం విలువ సుమారు రూ.2 కోట్లు. కర్ల్ స్టోర్జ్ 4కె టీఎల్-400 రుబీనా లాప్రోస్కోపిక్ విత్ ఐసిజి సిస్టమ్ మినిమల్ ఇన్వేసివ్ సర్జరీల సమయంలో హై-డెఫినిషన్ విజువలైజేషన్, నియర్-ఇన్‌ఫ్రారెడ్ ఫ్లోరసెన్స్ ఇమేజింగ్ సదుపాయాన్ని కల్పిస్తుంది. దీని ద్వారా శస్త్రచికిత్సలు మరింత ఖచ్చితంగా, సురక్షితంగా చేయగలుగుతారు. ఒలంపస్ సీవీ-170 ఎండోస్కోపి, కొలొనొస్కోపీ సిస్టమ్ అత్యుత్తమ చిత్ర నాణ్యతను అందిస్తూ, గ్యాస్ట్రో ఇంటెస్టినల్ వ్యాధుల తీవ్రతను ముందుగానే గుర్తించడం, చికిత్సను సులభతరం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ పరికరం శస్త్ర చికిత్స సమయంలో, ఆ తర్వాత దశల్లో కూడా వైద్యులకు మెరుగైన క్లినికల్ అవగాహనను అందిస్తుంది. ఈ సందర్భంగా డాక్టర్ బీరప్ప మాట్లాడుతూ ఆధునిక పరికరాల ప్రవేశంతో విభాగంలోని శస్త్రచికిత్సలు, ఎండోస్కోపిక్ విధానాల్లో అధునాతన సాంకేతికతను వినియోగించే అవకాశం కలిగిందనీ, రోగుల నిర్ధారణ, చికిత్సలో ఖచ్చితత్వం, భద్రత, సమర్థత మరింతగా పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రోలాజీ విభాగం వైద్యులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పత్తి రైతుల ఫోను నెంబర్లు అప్‌డేట్ చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్థక శాఖ డైరెక్టర్ గోపి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పత్తి అమ్మకాలకు ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోవాల్సి ఉన్నందున తప్పనిసరిగా పత్తి రైతులు తమ ఫోన్ నెంబర్లను అప్‌డేట్ చేయాలని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్థక శాఖ డైరెక్టర్ బి.గోపి అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం చౌడంపల్లి వద్ద ఉన్న వరమహాలక్ష్మి జిన్నింగ్ మిల్లును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆయన సందర్శించారు. జిల్లాలో ఈ వానాకాలం పత్తి ఉత్పత్తి, జిన్నింగ్ మిల్లులు, అమ్మకాలు, తదితర విషయాలను వ్యవసాయ శాఖ జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 23 లక్షల పత్తి రైతులు ఉన్నారన్నారు. నల్లగొండ జిల్లాలో 2.77 లక్షల మంది పత్తి రైతులున్నట్టు సమాచారం ఉందని తెలిపారు. జిన్నింగ్ మిల్లులు డాష్ బోర్డు నిర్వహించాలని, రోజు వారీగా ఎంతమంది రైతులు పత్తిని మిల్లులకు తీసుకొస్తున్న వివరాలు, రాబోయే వారం రోజుల్లో మిల్లులకు వచ్చే పత్తి రైతుల వివరాలన్నింటిని నమోదు చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ తరపున ఒక వ్యవసాయ అధికారిని అన్ని జిన్నింగ్ మిల్లుల వద్ద నియమించాలని, ఏదైనా కారణం చేత మిల్లుకు పత్తి వచ్చిన రోజు కొనుగోలు చేయకుంటే మరుసటి రోజు రైతు అక్కడే ఉండి అమ్ముకునేందుకు వీలుగా వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అనంతరం ఆయన వరమహాలక్ష్మి కాటన్ మిల్లుకు పత్తి తీసుకొచ్చిన రైతులతో మాట్లాడారు. తేమ, నాణ్యత పరిశీలించారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం రైతులు నాణ్యతా ప్రమాణాలతో పత్తిని మిల్లులకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి ఆదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, నల్లగొండ ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, డిఆర్‌డిఒ శేఖర్ రెడ్డి, జిల్లా పశువర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, తహాశీల్దార్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అవి ఇంట్లో నుంచి తెచ్చుకున్న మందులు

- పేషెంట్ ఆసియా బేగం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ రసూల్‌పురా బస్తీ దవాఖానలో ఆసియా బేగం అనే పేషెంట్‌కు ఎక్స్‌పైర్డ్ ట్యాబ్లెట్స్ ఇచ్చారంటూ బిఆర్ఎస్ సోషల్ మీడియా వర్కర్ చేసిన ఆరోపణల్లో అవాస్తవం అని తేలింది. బిఆర్ఎస్ సోషల్ మీడియా వర్కర్ చూపించిన పేషెంట్ ఆసియా బేగం గురువారం ఓ వీడియో విడుదల చేశారు. తాను రెగ్యులర్‌గా రసూల్‌పుర బస్తీ దవాఖానలో చికిత్స చేయించుకుంటానని ఆమె తెలిపారు. ఈ నెల 21న జలుబు, జ్వరంతో బస్తీ దవాఖానకు వచ్చానని, వచ్చేటప్పుడు ఇంట్లో ఉన్న మందులను కూడా తీసుకొచ్చుకున్నానని ఆమె వెల్లడించారు. ఆ మందులనే బిఆర్ఎస్ సోషల్ మీడియా వర్కర్ తన దగ్గర్నుంచి తీసుకున్నారని వివరించారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా వర్కర్ చెప్పిన దాంట్లో వాస్తవం లేదని, తనకు ఆ మందులు ఆ రోజు బస్తీ దవాఖానాలో ఇవ్వలేదని ఆసియా బేగం స్పష్టం చేశారు.

మంగళాట్యూబ్ పరిశ్రమలో కార్మికుడు మృతి

- కనీస భద్రతా ప్రమాణాలు పాటించనందుకే దారుణం
- సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన

కంపెనీ గేటు వద్ద ఆందోళన చేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బూచినెల్లి ఇండస్ట్రియల్ ఏరియాలోని మంగళాట్యూబ్ పరిశ్రమలో రాత్రి విధులు నిర్వహిస్తుండగా జరిగిన ప్రమాదంలో అసోంకు చెందిన కార్మికుడు రోహిత్ గొగోయ్ (49) మృతి చెందాడు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని, ఆయన మృతికి కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకొని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కంపెనీ గేటు ఎదుట బైఠాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా యాజమాన్య ప్రతినిధులకు సిఐటియు నాయకులకు పెద్ద ఎత్తున వాగ్వాదం చోటుచేసుకుని ఘర్షణ వాతావరణం ఏర్పడింది. దాంతో చిరాగ్‌పల్లి ఎస్ఐ రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో యాజమాన్యంతో చర్చలు జరపగా.. నష్టపరిహారం చెల్లించేందుకు అంగీకరించింది. కార్మికుని కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం, అంత్యక్రియలు తదితర ఖర్చులకు రూ.10 లక్షలు ఆర్థిక సాయం చేసేందుకు యాజమాన్యం అంగీకరించడంతో ఆందోళన విరమించారు. ఈ ఘటనపై మృతుని బావ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, జహీరాబాద్ ఇండస్ట్రియల్ క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ మాట్లాడుతూ... పరిశ్రమలో కనీసం భద్రత ప్రమాణాలు పాటించకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందన్నారు. సిఐటియు నాయకులు నరేష్, మహేశ్వర్, సందీప్ రెడ్డి, రవి, నాయకులు బాల్ రాజ్, నజీర్, శ్రీకాంత్, వాహబుద్దీన్, భార్గవ్, రాజ్ కుమార్, ఉమా,ముతబీర్, పులెందర్, తదితరులు ఆందోళనలో పాల్గొన్నారు.

25న 'పత్తి రైతుల రాష్ట్ర సదస్సు'

- తెలంగాణ పత్తి రైతుల సంఘం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించేందుకు ఈనెల 25న జనగామ జిల్లా కేంద్రంలోని పూసల భవనంలో 'పత్తి రైతులు రాష్ట్ర సదస్సు' నిర్వహిస్తున్నట్టు తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ పుచ్చకాయల కృష్ణారెడ్డి, రాష్ట్ర కో కన్వీనర్ మూడ్ శోభన్ తెలిపారు. ఈ సదస్సును జయప్రదం చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 45,04,685 ఎకరాలల్లో పత్తి సగైందని తెలిపారు. విత్తనం నాటిన తర్వాత వానలు పడకపోవడంతో మొదటిసారి విత్తిన పత్తి గింజలు మొలకెత్తలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తర్వాత వచ్చిన అధిక వర్షాలు, వరదలతో కాత, పూత దెబ్బతిన్నదని వివరించారు. ఎకరానికి 15 క్వింటాళ్ల దిగుబడి రావాల్సిన చోట, 6 లేదా 7 క్వింటాళ్లకే పరిమితమైందని తెలిపారు. పత్తిపంట చేతికొస్తున్నప్పటికీ నేటికి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కొనుగోలు కేంద్రాలను తెరవలేదని పేర్కొన్నారు. వ్యాపారులకు రూ.6వేల నుంచి రూ.6.800 వరకు రైతులు తక్కువ ధరకు అమ్ముతున్నారని పేర్కొన్నారు. జిన్నింగ్ చేసి అధిక ధరలకు తిరిగి సిసిఐకి అమ్ముతూ లాభాలు గడిస్తున్నారని తెలిపారు. ఈ అక్రమ వ్యాపారుల లాభాలను అరికట్టేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. పత్తికి కేంద్ర ప్రభుత్వం ఎంఎస్‌పి రూ.7,710గా నిర్ణయించిందని తెలిపారు. రైతులను చైతన్యం చేయకుండా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'కపాస్ కిసాన్ యాప్'ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి 250 మంది ప్రతినిధులు హాజరు అవుతున్నారని పేర్కొన్నారు.

తగ్గించిన వేతనాలు తిరిగి చెల్లిస్తాం

- ఇతర సమస్యలను పరిష్కరిస్తాం
- గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్ల వర్కర్లకు మంత్రి లక్ష్మణ్ హామీ
- తాత్కాలికంగా సమ్మె విరమిస్తున్నట్టు జెఏసి ప్రకటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకు తగ్గించిన వేతనాలను తిరిగి చెల్లిస్తామని, పిఎంహెచ్ వర్కర్లకు జిఒ 60 ప్రకారం వేతనాలు చెల్లించేందుకు చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. విద్యార్థుల సౌకర్యం కోసం సమ్మెను విరమించాలని ఆయన సూచించారు. దీంతో సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్టు గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్ల డైలీవేజ్ కార్మికుల జెఏసి నేతలు ప్రకటించారు. డైలీ వేజ్, పిఎంహెచ్ వర్కర్లకు వేతనాలు తగ్గించిన జీవో 64, 527ల అమలు నిలిపివేయాలనీ, డైలీ వేజ్ వర్కర్లకు టైం స్కేల్ ఇవ్వాలని, పిఎంహెచ్ వర్కర్లకు జిఒ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం 2025 సెప్టెంబర్ 12 నుండి గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న వర్కర్లు నిరవధికంగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. సిపిఐ (ఎం) మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి జోక్యంతో బుధ, గురువారాల్లో హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో మంత్రితో వర్కర్ల సమక్షంలో చర్చలు జరిగాయి. వేతనాల తగ్గింపు సమస్య, టైం స్కేల్ అమలు, జిఒ 60 ప్రకారం పిఎంహెచ్ వర్కర్లకు వేతనాలు పూర్తి కాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు చెల్లింపుతో పాటు సెలవులలో కార్మికులకు వేతనాలు చెల్లించటం, చనిపోయిన వర్కర్ల కుటుంబ సభ్యులకు ఉపాధి, ప్రమాద బీమా తదితర డిమాండ్లపై చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ తగ్గించిన వేతనాలను తిరిగి చెల్లిస్తామని, దీనికోసం ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి, అధికారులతో చర్చించామని తెలిపారు. టైం స్కేలు సమస్యపై చర్చలు జరుగుతున్నాయని, జిఒ నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లింపు, టైం స్కేలు ఇతర అన్ని రకాల సమస్యలు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యని, త్వరలో అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. చర్చల్లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రితో పాటు గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్ల డైలీవేజ్ వర్కర్ల, యూనియన్ల రాష్ట్ర జెఏసి నాయకులు బి.మధు, మాడె పాపారావు, కె.బ్రహ్మచారి, లక్ష్మణ్, జలంధర్, బి.నాగేశ్వరరావు, వీరులాల్, శ్రీను, నాగలక్ష్మి, సౌందర్య, నాగలక్ష్మి, శంకర్, రమేష్, సురేందర్, భరత్, రామ్ జి.మోహన్, స్వామి, ముత్తమ్మ, సరళ, మోహన్, సుబ్బారావు, రవి, రాజేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె తాత్కాలిక విరమణ
మరో రూపంలో ఆందోళన కొనసాగిస్తాం

సమ్మెను తాత్కాలికంగానే విరమిస్తున్నామని, విధులకు హాజరవుతూ టైం స్కేలు, జిఒ నెంబర్ 60 ప్రకారం పిఎంహెచ్ వర్కర్లకు వేతనాలతో సహా ఇతర అన్ని డిమాండ్లను పరిష్కరించేంతవరకు మరో రూపంలో ఆందోళన కొనసాగిస్తామని కార్మికుల జెఏసి నాయకత్వం ప్రకటించింది.

మంత్రి తుమ్మలతో పసుపుబోర్డు సెక్రటరీ భేటీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పసుపు బోర్డు సెక్రటరీ ఎన్.భవానీశ్రీ భేటీ అయ్యారు. గురువారం హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం సాగులో ఉన్న పసుపు రకాలకు బదులుగా అధికంగా కుర్క్‌మిన్ ఉన్న రకాలను సాగు చేయించాలని సూచించారు. ఆయిల్ పామ్‌లో అంతర పంటగా పసుపు సాగు చేసే అవకాశాలను పరిశీలించాల్సిందిగా సూచించారు. అనంతరం భవానీ శ్రీ మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటైన పసుపుబోర్డు గత ఆరు నెలలుగా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. కోతల అనంతరం ఉపయోగపడే పసుపు ఉడకబెట్టే యంత్రాలను, పాలిషర్స్, గ్రైండర్లు లాంటి వాటిని రైతులకు సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. పసుపు ఉత్పత్తులకు ఫార్మా, ఆయుర్వేద రంగాల్లో ఉన్న అవకాశాలు పరిశీలించి, బోర్డు ద్వారా మార్కెటింగ్ లింకేజీలు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారాలు అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

గ్రూప్-1 నియామకాలు రాజ్యాంగ విరుద్ధం

- 371-డి ఆర్టికల్ ను తుంగలో తొక్కిన టిజిపిఎస్‌సి
- సిజెఐ గవాయ్‌కి కల్వకుంట్ల కవిత లేఖ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో గ్రూప్-1 నియామకాలు రాజ్యాంగ విరుద్ధంగా జరిగాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. రాష్ట్రపతి ఉత్తర్వులను, ఆర్టికల్ 371-డిని టిజిపిఎస్‌సి ఉల్లంఘించిందని తెలిపారు. దీంతో గ్రూప్-1 అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని సుమోటోగా తీసుకుని విచారించాలని కోరుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బిఆర్ గవాయ్‌కు కవిత గురువారం లేఖ రాశారు. గ్రూప్-1 నియామకాల్లో రాష్ట్రపతి ఉత్తర్వులైన 371-డి ఆర్టికల్‌కు విరుద్ధంగా నియామకాలు జరిగాయంటూ అభ్యర్థుల నుంచి తనకు ఫిర్యాదులు అందాయని తెలిపారు. రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించిన టిజిపిఎస్‌సి వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని కోరారు. గ్రూప్-1 నియామకాల్లో ఆర్టికల్ 371-డిని ఉల్లంఘించటమే కాకుండా టిజిపిఎస్‌సి చాలా తప్పులకు పాల్పడిందని కవిత తన లేఖలో పేర్కొన్నారు. దీంతో తెలంగాణ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. టిజిపిఎస్సీ తన చర్యతో అటు రాజ్యాంగంపై ఇటు తెలంగాణ ప్రజల హక్కులపై దాడి చేసిందని తెలిపారు.రాజ్యాంగ పరిరక్షకురాలైన సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవటం ద్వారా గ్రూప్-1 అభ్యర్థులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రూప్-1 పరీక్ష నిర్వహణ, నియామక ప్రక్రియపై స్వతంత్ర న్యాయ విచారణకు ఆదేశించాలని చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్‌కు ఆమె విజ్ఞప్తి చేశారు.

రూ.లక్ష కోట్ల పెట్టుబడులే లక్ష్యం

- లైఫ్ సైన్సెస్‌లో 5 లక్షల మందికి ఉపాధి
- 2030 నాటికి కల్పించేలా "రోడ్ మ్యాప్"
- "ఆస్‌బయోటెక్ 2025" సదస్సులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

లైఫ్ సైన్సెస్‌లో 2030 నాటికి కొత్తగా రూ.లక్ష కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చి 5 లక్షల మందికి ఉపాధి కల్పించేలా రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నట్టు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ 'ఆస్‌బయోటెక్', విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త నిర్వహణలో మెల్ బోర్న్‌లో నిర్వహిస్తున్న 'ఆస్‌బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో ఆయన గురువారం కీలకోపన్యాసం చేశారు. రెండేళ్లలో తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతి, భవిష్యత్తు ప్రణాళికలు, అవకాశాలు, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలను వివరించారు. తెలంగాణను "గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్ "గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున తీసుకుంటున్న చర్యలను వెల్లడించారు.

250 బిలియన్ డాలర్లకు చేర్చేలా....

భౌగోళికంగా పదకొండో స్థానం, జనాభాలో పన్నెండో స్థానంలో ఉన్నప్పటికీ దేశ స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో తెలంగాణ వాటా ఐదు శాతం కంటే ఎక్కువగా ఉందని శ్రీధర్ బాబు తెలిపారు. 2024-2025లో తెలంగాణ జిఎస్ డిపి వృద్ధి రేటు 8.2 శాతం కాగా, జాతీయ సగటు కేవలం 7.6 శాతం మాత్రమే ఉందన్నారు. 20 నెలల కాలంలో కొత్తగా రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాగా, ఇందులో లైఫ్ సైన్సెస్ రంగం వాటా రూ.63 వేల కోట్లు అని చెప్పారు. లైఫ్ సైన్సెస్ ఎగుమతులు గతేడాది ఏప్రిల్-డిసెంబర్ మధ్య కాలంలోనే రూ.26 వేల కోట్ల మార్కును దాటాయన్నారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం ఆర్థిక వ్యవస్థ విలువను ప్రస్తుతం ఉన్న 80 బిలియన్ డాలర్ల నుంచి 2030 నాటికి 250 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందుకోసం త్వరలోనే "కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ" ని అందుబాటులోకి తెస్తామన్నారు.

ప్రముఖ కన్సల్టింగ్ సంస్థ సీబీఆర్ఈ రూపొందించిన 'గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అట్లాస్ 2025'లో ప్రపంచంలోని అత్యుత్తమ లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో హైదరాబాద్‌కు చోటు దక్కిందన్నారు. బోస్టన్, శాన్ ఫ్రాన్సిస్కో, కేంబ్రిడ్జ్, బీజింగ్, టోక్యో సరసన మన నగరం నిలిచిందన్నారు. ఈ జాబితాలో భారత్ నుంచి చోటు దక్కించుకున్న ఏకైక నగరం హైదరాబాద్ మాత్రమే అని అన్నారు.

తమ నినాదం మేడిన్ ఇండియా కాదు... ఇన్వెంట్ ఇన్ తెలంగాణ అని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. లైఫ్ సైన్సెస్ పరిశ్రమల ఏర్పాటుకు అనువైన "ఎకో సిస్టం" తెలంగాణ బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చేస్తుందన్నారు. సెల్ అండ్ జీన్ థెరపీ, బయోలాజిక్స్ అండ్ బయోసిమిలర్స్, ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్లు, కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్, డయాగ్నస్టిక్స్, మెడ్‌టెక్, ఏఐ ఆధారిత డిజిటల్ హెల్త్ , హెల్త్‌టెక్, ఏపీఐ బల్క్ డ్రగ్ ఉత్పత్తి, ఫార్మా ప్యాకేజింగ్, గ్లాస్ ట్యూబింగ్, ట్రాన్స్‌లేషనల్ బయోటెక్ రీసెర్చ్, ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ, జీనోమిక్స్ , గ్రీన్ బయో మాన్యుఫ్యాక్చరింగ్, అగ్రి బయోటెక్, యానిమల్ హెల్త్ తదితర రంగాల్లో తెలంగాణలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. వీటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆస్ట్రేలియా కంపెనీలను కోరారు. ఈ సదస్సు "విక్టోరియా-తెలంగాణ ఇన్నోవేషన్ కారిడార్"కు నాంది పలకాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విక్టోరియా రాష్ట్ర మంత్రులు రోస్ స్పెన్స్, డానీ పియర్సన్ ఎంపీ, ఆస్ బయోటెక్ చైర్మెన్ డాక్టర్ జేమ్స్ క్యాంప్‌బెల్, తెలంగాణ ఇన్వెస్ట్‌మెంట్ సెల్ డైరెక్టర్ మధుసూదన్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ సిఇఒ శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.